భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# జనగాం




# శ్రీ వానకొండయ్యలక్ష్మీ నరసింహాస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్..

**భవిష్యత్ ప్రజాపాలన మార్చి 03(జనగాం జిల్లా);** దేవరుప్పుల మండలం, కడవెండి శివారు వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది. ఏటా హోలీ పండుగ నాడు ప్రారంభమయ్యే ఈ జాతర ఉగాది వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. 15 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు దేవరుప్పుల, పాలకుర్తి, కొడకం డ్లతో పాటు ఇతర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ సందర్భంగా శ్రీ వానకొండయ్య శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి కళ్యాణమహోత్సవంలో టీపీసీసీ సభ్యుడు డాక్టర్. లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు,భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.



# పాలకుర్తి దేవస్థానం మరియు సోమనాథ కళా పీఠం సంయుక్త నిర్వహణ లో సోమనాథుని దీపారాధన..

**- తొలి విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు: మాన్యపు భుజేందర్**



**భవిష్యత్ ప్రజాపాలన మార్చి 03(పాలకుర్తి):** తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని 787వ దీపారాధన మంగళవారం పాలకుర్తిలోని సోమనాథ స్మృతి వనంలో సంప్రదాయబద్ధంగా జరిగింది. శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మరియు సోమనాథ కళా పీఠం సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షత వహించగా పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న శివాచార్య సంయోజకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా భుజేందర్ మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు తొలి విప్లవ కవి, కవి కుల గురువు అన్నారు. కార్యక్రమంలో వీరమనేని వేంకటేశ్వర రావు, డాక్టర్ మార్గం లక్ష్మీ నారాయణ, ఇమ్మడి దామోదర్, బజ్జూరి వేణుగోపాల్, మేరుగు మధుసూదన్, కూరపాటి సుదర్శన్, సింగ మహేందర్ రాజు, గూడూరు నిరంజన్, బెల్లి యాకయ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

# శాతపురంలో హోలీ వేడుకలు:

**-యువతతో కలిసి రంగులు పూసుకున్న సర్పంచ్ లోనె శ్రీనివాస్**



**భవిష్యత్ ప్రజాపాలన మార్చి 03 (పాలకుర్తి);** జనగామ జిల్లా పాలకుర్తి మండల పరిధిలోని శాతపురం గ్రామంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం గ్రామ యువత, మహిళలతో కలిసి సర్పంచ్ లోనె శ్రీనివాస్ రంగుల పండుగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పరస్పరం రంగులు పూసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,,,,గ్రామంలో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, సోదర భావంతో పండుగలను జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. హోలీ రంగులు అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో యువకులు బొట్టు శ్రీధర్, మల్యాల లక్ష్మన్, వల్లెపు రాజు, యాదగిరితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# మోరీ వాసనకి నేడు విముక్తి





**అచ్చంపేట:భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్** లింగాల మండలం బాకారంగ్రామంలో కొన్ని సంవత్సరాలుగా మోరి వాసనతో విలవిలలాడుతున్న 7వ వార్డు లో వారి పరిస్థితి చూడలేక ఈరోజు డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ తగిలి విష్ణు. వార్డు మెంబర్ శారద మల్లేష్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు


# ట్రాక్టర్ బొలెరో వాహనం ఢీ పలువురికి గాయాలు



**భవిష్యత్ ప్రజాపాలన మార్చి 03(జనగామ);** కోదాడ నుండి సిద్దిపేటకు బియ్యం బస్తాలతో వెళ్తున్న బొలెరో ట్రాలీ,జనగామ నుండి మరిపడిగ గ్రామానికి వెళ్తున్న ట్రాక్టర్ సింగరాజు పల్లి టోల్ సమీపంలో ఎదురుగా వచ్చి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో నడిరోడ్డుపై రోడ్డుకు అడ్డంగా పల్టీ కొట్టి తలక్రిందులుగా పడ్డ బొలెరో ట్రాలీ,ముగ్గురికి గాయాలు కాగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి అంబులెన్స్ లో తరలించిన స్థానికులు,సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నిట్‌లో కొట్టుకున్న విద్యార్థులు.. !

## విచారణ చేపట్టిన అధికారులు




**హనుమకొండ చౌరస్తా, మార్చి 3:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లో విద్యార్థులు ఘర్షణకు దిగారు. నిట్ క్యాంపస్‌లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ మరిచిపోకముందే మరో ఘటన చోటు చేసుకోవడం కలకలంరేపింది. స్ప్రింగ్‌స్ప్రీలో భాగంగా జరిగిన ఈవెంట్ కారణంగా విద్యార్థులు కొట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా, విద్యార్థులు క్యాంపస్‌లో కొట్టుకోవడం కామన్ అయిపోయింది. ఇప్పటికే కాకతీయ యూనివర్సిటీలో చికెన్ లొల్లి మరిచిపోకముందే నిట్ క్యాంపస్‌లో విద్యార్థులు గొడవకు దిగారు. తన వీడియో తీశాడని వచ్చిన చిన్నపాటి గొడవ తారాస్థాయికి చేరింది. వివరాల్లోకి వెళితే.. నిట్‌లో స్ప్రింగ్‌స్ప్రీలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో భాగంగా ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి నా వీడియో తీశావ్ ఫోన్ చూపించమని అడిగితే నేను వీడియో తీయలేదని చూపించకుండా దాటవేసినట్లు తెలుస్తోంది.రెండు, మూడురోజులగా ఆ విద్యార్థి వీడియో చూపించకుండా సతాయించడంతో మంగళవారం అడగడానికి ఆ విద్యార్థి హాస్టల్‌కు వెళ్లగా నేను నీ వీడియో తీయలేదని, ఫోన్ చూపించకపోవడంతో మాటమాట పెరిగి ఇద్దరు విద్యార్థులుకొట్టుకున్నట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న నిట్ అధికారులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## నల్గొండ



# జె కె ఏ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు











**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో జె కె ఏ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, రంగులమయంగా జరిగాయి. స్థానిక మైదానంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కరాటే విద్యార్థులు, శిక్షకులు మరియు అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శ్రీను మాట్లాడుతూ , కరాటే శిక్షణ కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యత మరియు సామాజిక స్ఫూహను పెంపొందించడానికి తోడ్పడుతుందని తెలిపారు. ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలుగుతుందని, అందరూ కలిసిమెలిసి ఉండాలనే సందేశాన్ని ఈ రంగుల కేళి చాటిచెప్పిందని వారు పేర్కొన్నారు.
చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. శిక్షణలో భాగంగా నేర్చుకున్న క్రమశిక్షణను ప్రదర్శిస్తూనే, పండుగ పూట తమలోని సంతోషాన్ని అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మాస్టర్లు మరియు విద్యార్థులు తది తరులు పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.

# గుర్కా మంగమ్మ మరణ వార్త కలిచివేసింది



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
చల్లంపల్లి గ్రామానికి చేసిన, మాజీ mla గుర్కా జైపాల్ యాదవ్ గారి అమ్మ గారి మృతి చెందడం జరిగింది ఆ తల్లి మరణ వార్త వినగానే మనస్సు ఆడలేదు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేది ఆ తల్లి ఇప్పుడు మన మద్యలో లేకపోవడం బాధ అనిపిస్తుంది గిరిజన సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మనాయక్ గారు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నకి కాసేపు ధైర్యం ఇవ్వడం జరిగింది
పూల వేసి నివాళులు అర్పించడం జరిగింది

# పరిశుభ్రతే లక్ష్యంగా సాయి చంద్ర గౌడ్

**- అందరు హోలీ సంబరాల్లో ఉంటే 7వ వార్డు కౌన్సిలర్ మాత్రం మురికి వాడల్లో పనులు చేయిస్తూ ఉన్నాడు**





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి** ఈ రోజు దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఉన్న ఎంకేఆర్ నగర్‌లో మోరి శుభ్రపరిచే కార్యక్రమం మరియు కాలనీ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది నన్ను నమ్మి ఓటు వేసిన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడడం నా బాధ్యత అని దేవరకొండ పురపాలక 7వ వార్డు కౌన్సిలర్ హన్మంతు సాయి చంద్ర గౌడ్అన్నారు ఈ కార్యక్రమంలో జవాన్ రాములు, సింగం జ్ఞానేశ్వర్, భూషరాజు శ్రీను, నాంపల్లి రమేష్, అజయ్ గౌడ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని మోరీలను శుభ్రపరచడం, చెత్తను తొలగించడం మరియు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహిం చబడింది. ఈ చర్యల ద్వారా కాలనీలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి, ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# బంజారా భవన్లో ఘనంగా హోలీ వేడుకలు







**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
పట్టణంలో బంజారా నాయకులు విద్యార్థులు బంజారా భవన్ లో హోలీ వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు ఈ పండుగలో బంజారా ప్రజలు ప్రకృతిని దేవదేవతలను ఆరాధిస్తారు. హోలీకి లలో పాటలు నృత్యాల సందడి మొదలవుతుంది విందు వినోదాలతో వేడుక చేసుకుంటారు. హోలీ కార్యక్రమంలో భాగంగా బంజారా ప్రజలంతా ఏకమై వారి మధ్య ఉన్న కోపతాపాలను దూరం చేసుకునే వేడుకగా భావించి రంగులు చల్లుకుంటూ మీనాక్షి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు పాండు నాయక్ పాప నాయక్ అజయ్ చంద్ర నాయక్ సాయి చంద్ర గౌడ్ నాగేష్ గోపాల్ మత పెద్దలు పాల్గొన్నారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# ఆకాశాన్ని చూస్తున్న చిన్నారి... గ్రహణాన్ని అర్థం చేసుకుంటున్న కొత్త తరం

- భయం కాదు-విజ్ఞానం నేర్చుకునే అవకాశమే చంద్రగ్రహణం





**భావిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి అవినాష్:**
ఆకాశంలో కనిపించే ప్రతి సహజ సంఘటన వెనుక ఒక శాస్త్రీయ కారణం ఉంటుంది. చంద్రగ్రహణం కూడా అలాంటి ఖగోళ అద్భుతమే. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే సరళరేఖలో వచ్చినప్పుడు భూమి నీడ చంద్రుడిపై పడటంతో ఈ సంఘటన ఏర్పడుతుంది. ఇది సహజ ప్రక్రియ మాత్రమే గానీ అపశకునం కాదు.చిన్నారులు ఆసక్తిగా ఆకాశాన్ని వీక్షిస్తూ ప్రశ్నలు అడగడం సమాజంలో పెరుగుతున్న శాస్త్రీయ దృక్పథానికి సంకేతంగా భావించవచ్చు. గ్రహణం వంటి సంఘటనలను భయంతో కాకుండా విజ్ఞాన దృష్టితో చూడాల్సిన అవసరం ఉంది.
మన సంస్కృతి,సాంప్రదాయాలు కాలక్రమేణా ఏర్పడ్డ నమ్మకాలు. పెద్దలు మంచి జరగాలని, చెడు దూరంగా ఉండాలని కొన్ని నియమాలు సూచించారు. ఆ ఉద్దేశాన్ని గౌరవించాలి. అయితే శాస్త్రం స్పష్టంగా చెప్పిన విషయాలను విస్మరించి అపోహలను ప్రోత్సహించడం సమాజానికి మేలు చేయదు.నేటి తరానికి భయం కాకుండా బుద్ధిని నేర్పాలి. ఆకాశాన్ని చూసి ప్రశ్నించడం, పరిశీలించడం, అర్థం చేసుకోవడం నేర్పితేనే విజ్ఞాన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. చంద్రగ్రహణం వంటి సందర్భాలు విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించేందుకు మంచి అవకాశాలుగా భావించవచ్చు.భయం కాదు... బుద్ధి అవసరం.అపోహలు కాదు... అవగాహన అవసరం.

# ఇస్నాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్‌పై వేటు.. ఛైర్మన్ పీఠం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు దక్కుతుందా?




**ఇస్నాపూర్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు జరిగి.. ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు ఎన్నికై కొత్త పాలక వర్గాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల హంగ్ ఏర్పడింది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఇతర పార్టీల కౌన్సిలర్లు, ఇండిపెండెంట్‌లకు గాలం వేసి.. ఎట్టకేలకు ఛైర్మన్ పీఠాలను దక్కించుకున్నారు. మరికొన్ని చోట్ల ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లతో ఛైర్మన్ల ఎంపిక జరిగింది. ఈ క్రమంలోనే సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ .. తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో కీలక సంఘటన చోటు చేసుకుంది.ఇస్నాపూర్ మున్సిపాలిటీ విషయంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మహిపాల్ రెడ్డి మొన్నటి మున్సిపల్ ఎన్నికల సమయంలో తిరిగి బీఆర్ఎస్ వైపు మళ్లారు. దీంతో తన నియోజకవర్గంలో ఉన్న మున్సిపాలిటీలలో గులాబీ జెండానే ఎగిరేలా ప్రచారం చేశారు. అలాగే ఇస్నాపూర్ కూడా బీఆర్ఎస్ వశమైంది. అయితే అంతా ఒకే అనుకున్న సమయంలో తాజాగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నీలమధు ముదిరాజ్ గూడెం మహిపాల్ రెడ్డి, రఘునందన్ రావుకు బిగ్ ట్విస్ట్ ఇచ్చాడు.ఇస్నాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ మాధవి రెడ్డిపై సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య వేటు వేశారు. కాంగ్రెస్ టికెట్‌పై కౌన్సిలర్‌గా గెలిచిన మాధవి రెడ్డి.. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లగా.. ఆమెకు ఇస్నాపూర్ వైస్ ఛైర్‌పర్సన్ పదవి వరించింది. అయితే.. ఛైర్మన్ ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీ జారీ చేసిన విప్ ధిక్కరించినందుకు గాను మాధవి రెడ్డిపై కలెక్టర్ ప్రావీణ్య వేటు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్‌గా గెలిచిన మాధవి రెడ్డి.. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు.ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 26 వార్డులు ఉండగా.. బీఆర్ఎస్ పార్టీ అత్యధికంగా 12 స్థానాలు గెలుచుకుంది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి 10 మంది, స్వతంత్రులు 4 చోట్ల గెలుపొందారు. వీరిలో ముగ్గురు ఇండిపెండెంట్లు కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్లగా మిగిలిన ఒక కౌన్సిలర్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో రెండు పార్టీల బలం 13కు చేరింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ నుంచి 1వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన మమత.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే సమయంలో 8వ వార్డులో కౌన్సిలర్‌గా గెలిచిన మాధవి నరేందర్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు.అప్పటికీ రెండు పార్టీలకు సమాన బలం కావడంతో ఎక్స్ అఫీషియో ఓటు కీలకంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున పటాన్‌చెరు ఎమ్మెల్యేగా ఉన్న గూడెం మహిపాల్ రెడ్డి.. బీజేపీ పార్టీ తరఫున మెదక్ ఎంపీగా ఉన్న మాధవనేని రఘునందన్ రావులు ఇద్దరూ ఎక్స్ అఫీషియో సభ్యులుగా తమ ఓటును బీఆర్ఎస్ పార్టీకి వేయడంతో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ సీట్లు గులాబీ పార్టీకి దక్కాయి. అయితే.. ఇప్పుడు వైస్ ఛైర్మన్‌పై వేటు వేయడంతో.. మళ్లీ ఛైర్మన్ పదవిపై కాంగ్రెస్ పార్టీ ఆశలు పెట్టుకుంది. ఒకవేళ ఇస్నాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వశమైతే ఛైర్‌పర్సన్‌గా నీలం మధు భార్య నీలం పద్మ అయ్యే అవకాశాలు ఉన్నట్లు చర్చ జరుగుతోంది.

## వరంగల్



# బీటెక్ విద్యార్థినిపై క్లాస్‌రూంలోనే అత్యాచారం.. వీడియోలతో బెదిరించి పలుమార్లు అఘాయిత్యం




**హైదరాబాద్:** ఓ ఇంజనీరింగ్ కాలేజీలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. బీటెక్ విద్యార్థినిపై క్లాస్ రూమ్‌లోనే అఘాయిత్యానికి పాల్పడ్డాడు అదే కాలేజీలో చదువుతున్న ఓ విద్యార్థి. అనంతరం ఆమె ఫోటోలను డార్క్ వెబ్‌సైట్లలో పెడతానంటూ బెదిరించి, హోటల్‌కు తీసుకెళ్లి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా, తన స్నేహితుడితోనూ అఘాయిత్యం చేయించేందుకు ప్రయత్నించాడు. వేధింపులకు విసిగిపోయిన యువతి ఆత్మహత్యాయత్నం చేయడంతో కుటుంబసభ్యులు కాపాడారు. ఆ తర్వాత ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. తమ అమ్మాయిపై జరిగిన దారుణం గురించి కాలేజీ యాజమాన్యానికి చాలా రోజుల కిందటే తెలిసినా.. ఎందుకు చర్యలు తీసుకోలేదని బాధితురాలి తల్లి ప్రశ్నిస్తున్నారు. అమ్మాయిలంటే అంత చులకనా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బాచుపల్లి పోలీసులు, బాధితురాలి తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేటకు చెందిన 20 ఏళ్ల యువతి బాచుపల్లిలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతోంది. ఆశిష్ తనయ్ అనే 20 ఏళ్ల యువకుడు అదే కాలేజీలో మరో బ్రాంచ్‌లో చదువుతున్నాడు. యువతి ఫస్టియర్ చదువుతున్న సమయంలోనే ఆశిష్.. ఇన్‌స్టా ద్వారా ఆమెకు పరిచయమయ్యాడు. ఆ తర్వాత వారం రోజులకే తనకు ప్రపోస్ చేశాడని బాధితురాలు తెలిపింది.
ఆ తర్వాత తనను బెదిరించి 2023 అక్టోబరులో కాలేజీలోని ఓ గదిలో అఘాయిత్యం చేశాడని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ సమయంలో కాలేజీ సిబ్బంది యువకుడిని పట్టుకున్నా.. ఆ వెంటనే వదిలేశారట. అతడిపై చర్యలు తీసుకోలేదని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత తనను బెదిరించి పలుమార్లు హోటళ్లకు తీసుకెళ్లి అఘాయిత్యం చేశాడని బాధితురాలు పేర్కొంది. ఆ సమయాల్లో చాక్లెట్లలో మత్తు మందు కలిపి తనకు ఇచ్చేవాడని, స్పృహ కోల్పోయాక దుస్తులు లేకుండా ఉన్న వీడియోలు, ఫోటోలు తీసి డార్క్ వెబ్‌లో పెట్టాడని తెలిపింది. గతేడాది ఫిబ్రవరి 14న ఆశిష్ తన మిత్రుడైన ప్రవీణ్‌ను యువతికి పరిచయం చేశాడు. ప్రేమ పేరుతో ఆశిష్ తనను మోసం చేశాడని, పలుమార్లు కోరిక తీర్చుకున్నాడని అతడికి ఆమె చెప్పుకుంది. ఆశిష్‌తో ఉన్న సమస్యను పరిష్కరిస్తానని చెప్పి ప్రవీణ్.. ఆమెను గండిమైసమ్మ చౌరస్తాలోని ఓ హోటల్‌కు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై అఘాయిత్యం చేసేందుకు ప్రయత్నించగా.. ఆమె తప్పించుకొని బయటపడింది.వీడియోలు, ఫోటోలు బయటకు రాకుండా ఉండాలంటే తాను చెప్పినట్లు వినాలంటూ ఆశిష్ బెదిరిస్తూ.. ఆమెపై దారుణాలను కొనసాగించాడు. దీంతో ఆమె గర్భం దాల్చింది. విషయం అతడికి చెప్పడంతో గర్భ నిరోధక మాత్రలు తెచ్చిచ్చాడు. ట్యాబ్లెట్స్ వేసుకొని గర్భం విచ్ఛిన్నం చేసుకోవడంతో ఆమె ఆరోగ్యం క్షీణించింది. మనస్తాపానికి గురైన యువతి బలవన్మరణానికి పాల్పడింది. కుటుంబసభ్యులు అప్రమత్తమై ఆమెను రక్షించారు. తల్లి నిలదీయగా తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకొని బోరుమంది ఆ యువతి.

